


10 ఆర్‌బికెలకు ఒకరే పశు వైద్యుడు

ప్రజాశక్తి-చాగల్లు

మండల పరిధిలో చాగల్లు పశువైద్యశాలలో 10 ఆర్‌బికెల పరిధిలో పశు వైద్యులు డాక్టర్ ముకేశ్ ఒక్కరే వైద్య సేవలు చేస్తున్నారని, దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని రైతులు ఆవేదన వ్యక్తం వస్తున్నారు. రైతు సంఘం నాయకులు గారపాటి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలకు వైద్య సేవలు చేయటానికి ఒక ఆసుపత్రికి ముగ్గురు పని చేయాల్సి ఉండగా ఒకరేయ ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ప్రతిరోజూ 25 నుండి 30 పశువులు వస్తాయని తెలిపారు. ఒక మండలంలోనే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా పశువులు వస్తాయని తెలిపారు. కావున అధికారులు స్పందించి వెంటనే తగినంత మంది వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.

కష్టాల్లో ప్రయివేట్ టీచర్స్

- కొంప ముంచిన రేషన్‌లైజేషన్
- డిఎస్‌సి ప్రకటించినా ఫలితం శూన్యం
- ఎండమావిలా పిఎఫ్, ఇఎస్‌ఐ
- కానరాని కనీస వేతనాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ప్రైవేటు పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా మారింది. రేషనలైజేషన్ పేరుతో టీచర్ పోస్టుల్లో కోత విధించడంతో డిఎస్‌సి ప్రకటించినా ఆశించిన స్థాయిలో ఖాళీలు లేవు. మరోవైపు విద్యా సంవత్సరం ముగింపు నేపథ్యంలో యాజమాన్యాలు సెలవులకు అనుమతులు ఇవ్వడం లేదు. దీంతో ఉపాధిని వదులుకోలేక, డిఎస్‌సి పోటీ పరీక్షలకు సిద్ధం కాలేక అవస్థలు పడుతున్నారు. మెగా డిఎస్‌సి విడుదల చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వైసిపి ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించింది. ఎన్నికల ముందు హడావుడిగా ప్రకటించింది. ప్రైవేట్ పాఠశాలల్లో రోజుకు 12 గంటలకు పైగానే ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రతి ఏటా అడ్మిషన్ల లక్ష్యం చేరుకోకపోతే ఉద్యోగం నుంచి తొలగించడం పరిపాటిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులకు భరోసా కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్న విమర్శలున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారు. గడిచిన నాలుగేళ్లలో ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదు.

ఎన్నికల ముందు ఎట్టకేలకు డిఎస్‌సి

జిల్లాలో 205 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో సుమారు 2400 మంది ఉపాధ్యాయున్నారని పాఠశాల విద్యాశాఖ గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక మంది పీజీలు చేసినవారున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ఉన్న విద్యా రంగంలో రెగ్యులర్ ఉద్యోగాల కోసం దీర్ఘకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. కొందరు వయోభారం మీద పడటంతో కుటుంబాలను పోషించుకోవడానికి ఈ ఉద్యోగాలు చేయాల్సి వస్తోంది. ఎట్టకేలకు ఎన్నికల ముందు డిఎస్‌సి ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. కరోనా సమయంలో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగాలు పోయి కుటుంబాలు రోడ్డున పడ్డారు. కుటుంబాలను పోషించుకోవడానికి కొందరు రోడ్లుపై టీకొట్లు పెట్టుకోవాల్సి వచ్చింది. మరికొంత మంది ఉపాధ్యాయులు కరోనాకు గురై చికిత్స చేయించుకోవడానికి నగదు లేక మరణించిన ఉదాహరణలున్నాయి.

ఎన్నికల హామీలు బుట్టదాఖలు

ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఎలాంటి పథకాలు లేవు. వారికి ఆరోగ్య శ్రీకార్డులు లేవు. నవరత్నాల పథకాల్లో ప్రభుత్వం కోత విధించింది. ప్రైవేటు టీచర్లకు పట్టణాల్లో రూ.12 వేలు, గ్రామాల్లో రూ.10 వేల కంటే ఎక్కువ ఆదాయం ఉండటం లేదు. ఎన్నికల మందు ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అన్నీ మర్చిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 'కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు గుర్తించాం.. వైసిపి ప్రభుత్వం రాగానే అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి చట్టం చేసి వారికి కనీసం వేతనం రెగ్యులర్‌గా వచ్చేలా చూస్తాం.. పని గంటలు, సెలవులు, పిఎఫ్, ఇఎస్‌ఐ, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి నిబంధనలు వర్తింప చేస్తాం.' అని ఎన్నికల ముందు పాదయాత్రలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ సంగతి మర్చిపోయారు. దీంతో ప్రైవేట్ ఉపాధ్యాయులు ప్రభుత్వ తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన చేస్తున్న ప్రయివేటు టీచర్లు (ఫైల్ ఫొటో)


సభలో మాట్లాడుతున్న అరుణ్

కార్మికుల పొట్టకొట్టిన బిజెపిని ఓడించాలి

ప్రజాశక్తి-రాజమహేంరదవరం

కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మికుల పొట్టకొడుతున్న బిజెపి, దాని మిత్ర పక్షాలను ఓడించాలని సిపిఎం నాయకులు పిలుపు ఇచ్చారు. జిఎస్.బాలాజీదాస్ 21వ వర్ధంతి, బిబి.నాయుడు 7వ వర్ధంతి సందర్భంగా పేపరుమిల్లు వద్ద గల బిటిఆర్.భవన్‌లో ఆదివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎస్.మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సభలో బాలజీదాస్, బిబి.నాయుడు చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడారు. బాలాజీదాస్ విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక సంఘాల నిర్మాణంలో, కార్మికులను ఐక్యం చేయడంలో బాలజీదాస్, బిబి.నాయుడు ఎంతో కృషి చేశారని, హక్కుల సాధనకు యాజమాన్యాలతో ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్స్‌గా మార్చి కార్మికుల హక్కులు హరించారన్నారు. పారిశ్రామిక యాజమాన్యాలు మోదీ మీద ఒత్తిడి చేసి తమ లాభాలు పెంచుకోవడం కోసం కార్మిక చట్టాలను మార్చేశారని చెప్పారు. యాజమాన్యాలు కార్మికులపై పనిభారం, హక్కులు హరించడం, వేతనాలు తగ్గించడం, సౌకర్యాలు కుదించడం వంటి పనులు చేస్తున్నాయని అన్నారు. రైతులు ఢిల్లీలో పంటలకు కనీస మద్దతు ధర, రైతు రుణమాఫీ, విద్యుత్ సంస్కరణ బిల్లు రద్దు కోసం పెద్ద ఎత్తున పోరాడుతున్నారని, దేశంలో రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి తీరిక లేని మోదీ దేశంలో కార్పొరేట్లకు లాభాలు పెంచే విధానాలు రూపొందించేందుకు సమయం ఉందా అని ప్రశ్నించారు. లేబర్ కోడ్స్ రూల్స్ రూపొందించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. కార్మికుల హక్కులు కాలరాయడంలో వైసిపి ప్రభుత్వం ముందుందన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను రాష్ట్రంలో ఓడించాలని పిలుపు ఇచ్చారు. ఈ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జువ్వల రాంబాబు, సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ సభలో కె.రామకృష్ణ, వి.రాంబాబు, సుధ, విజయగౌరి, ప్యారీలింగం, సోమేశ్వరావు, అప్పల నరసయ్య, పడాల రామకృష్ణ, కోటేశ్వరావు, రుద్ర, రామకృష్ణ, పిఎస్ఎన్.రాజు, రాజా, శంకర్, వెంకటేశ్వరావు, కాంతారావు, వై.రాము పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ ఆదివారం టిడిపి జిల్లా అధ్యక్షుడు కెఎస్.జవహర్, సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదిరెడ్డి వాసుకు యుటిఎఫ్ వినతిపత్రం ఇచ్చారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఒపిఎస్ కార్యాచరణలో ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ సిపిఎస్‌ను వారం రోజుల్లో రద్దుచేసి పాత పెన్షన్ పథకం అమలు చేస్తామని పాదయాత్రలో వైఎస్.జగన్ హామీ ఇచ్చి దాన్ని నెరవేర్చకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జవహర్ మాట్లాడుతూ ఈ అంశాన్ని తమ పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు జిల్లా కార్యదర్శి కె.రమేష్‌బాబు, ఎన్.రవిబాబు, కెవిఎన్.ప్రకాశరావు పాల్గొన్నారు.


జవహర్‌కు వినితపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

చర్చిలో మంత్రి వేణుగోపాల కృష్ణ ప్రార్థనలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

జిల్లా ఇన్చార్జి మంత్రి, వైసిపి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆదివారం స్థానిక ధవళేశ్వరం మెయిన్ రోడ్డులోని లూథరన్ చర్చిలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్ వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ పథకాల లబ్ధిని నేరుగా పేద ప్రజలకు ఇంటి వద్దే అందిస్తూ వారి అభివృద్ధిని కాంక్షిస్తున్నారన్నారు. సిఎం అడుగుజాడల్లోనే ప్రజా సేవే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం సిఎం వైఎస్.జగన్ కల్పించారని తెలిపారు. చర్చ్ పాస్టర్ రెవరెండ్ అనిల్ ఆధ్వర్యంలో మంత్రి వేణును సన్మానించారు.


బోరు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ అమరుస్తున్న అధికారులు

సర్పంచ్ అంటే ఇలా ఉండాలి..

ప్రజాశక్తి-నల్లజర్ల

గ్రామ సర్పంచ్ అంటే ఇలా ఉండాలి అని ఆ గ్రామ ప్రజలు ఆయనను మెచ్చుకుంటున్నారు. ఆవుపాడు గ్రామం, కొత్తపేటలో మంచినీటి బోరు బావికి చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోయి వారం రోజులుగా ప్రజలకు తాగునీరు లేదు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో గ్రామ సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ తనకు నష్టం వచ్చినా పర్వాలేదు ప్రజల దాహార్తి తీర్చేందుకు తన రొయ్యల చెరువు వద్ద ఉన్న సొంత ట్రాన్స్‌ఫార్మర్ వినియోగించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అధికారులు వెంటనే సర్పంచ్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ కొత్తపేటలోని మంచినీటి బోరుబావికి అమర్చారు దీంతో ప్రజలకు ఆదివారం నుండి మంచినీరు సరఫరా అయ్యింది. గతంలోనూ సర్పంచ్ మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రజల కోసం ఉపయోగించారని గ్రామస్తులు తెలిపారు.

అభివృద్ధి విషయంలో రాజీ లేదు..

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వైసిపి పాలనలో అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజీ లేదని, అలాగే అవినీతికి తావే లేదని రాజమండ్రి ఎంపీ, వైసిపి సిటీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని నారాయణపురం వాంబే కాలనీ వద్ద, 1వ వార్డు సాయి దుర్గా నగర్‌లో పలువురు ఎంపీ భరత్ సమక్షంలో వైసిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ వైసిపిలో చేరడం అంటే అభివృద్ధిని స్వాగతిస్తున్నట్లే అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తూ ఎన్నో పేద కుటుంబాలలో వెలుగులు నింపుతున్నారని చెప్పారు. అభివృద్ధికి అగ్రతాంబూలం వేస్తున్నారని తెలిపారు. టిడిపి చంద్రబాబు పాలనలో అవినీతి, అక్రమాలకు అంతే లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. పెన్షన్ అందాలన్నా, రేషన్ అందాలన్నా గంటల తరబడి క్యూలైన్లలో నిలబడితే వస్తే వచ్చేది..లేదంటే లేదు అన్నట్టుగా ఉండేదన్నారు. పెన్షన్ మంజూరు అవ్వాలంటే టిడిపి నేతలు, జన్మభూమి కమిటీల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షిణలు చేస్తే, లంచాలిస్తే..అప్పుడైనా అదృష్టం బాగుంటే శాంక్షన్ అయ్యేదన్నారు. పెన్షన్ తీసుకునే లబ్ధిదారుడు ఎవరైనా మరణిస్తే ఆ ఖాళీని భర్తీచేసే దుస్థితి ఉండేదన్నారు. జగనన్న పాలనలో పేదరికమే ప్రామాణికంగా నాయకుల ప్రమేయం కూడా లేకుండా అసలైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు సంక్షేమ పథకాల పేరుతో వైసిపి ప్రభుత్వం డబ్బులు వథా చేస్తోందని గగ్గోలు చేస్తున్నాయన్నారు. గతంలో టిడిపి నేతలు, వారి మనుషులే మొత్తం ప్రజా ధనాన్ని లూటీ చేసేవారని, జగనన్న పాలనలో ఒక్క పైసా అవినీతికి తావులేకుండా ప్రతీ పైసా అభివృద్ధి, సంక్షేమానికే వెచ్చిస్తున్నారని అన్నారు. జగనన్న చేస్తున్న సంక్షేమ, అభివద్ధి పాలనను చూసి ఆకర్షితులై పార్టీలో చేరిన యువత, మహిళలకు అభినందనలు తెలిపారు. రాజమండ్రి నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, రానున్న ఎన్నికలలో ఎంఎల్‌ఎగా గెలిపిస్తే సిఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో నగరాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, మానే దొరబాబు, ముప్పన ప్రభాకర్, రాయుడు గణేష్, మార్తి లక్ష్మి, అరవాల రాజు, శామ్యూల్, బేరా మోహిత్ పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో ఎంపీ భరత్


ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి వనిత

పలు ప్రారంభోత్సవాల్లో తానేటి వనిత

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని దేవరపల్లి, బందపురం, రామన్నపాలెం, ధూమంతుని గూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో హోమ్ మంత్రి తానేటి వనిత ఆదివారం పాల్గొన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెలను మంత్రి వనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి మాదిరిగా రెండోసారి కూడా జగన్ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. గ్రామాల్లో సచివాలయాల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేకపోయినా టిడిపి, జనసేన కూటమిగా ఏర్పడి ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కుప్పాల వెంకట దుర్గారావు, వైసిపి మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, కుసులూరి సతీష్, మాధవరపు వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాసు, సర్పంచ్ కడిమి వీర కుమారి, పచ్చ గోపాలం, కడిమి రాజు, సిద్ధ సూర్యరావు పాల్గొన్నారు.

కోరుకొండలో అగ్నిమాపక కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో అవసరమైన ప్రాంతాల్లో అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత అన్నారు. కోరుకొండలో ఆదివారం రూ.80 లక్షలతో నిర్మించిన అగ్నిమాపక కేంద్రాన్ని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, స్థానిక ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజాలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా భూకంపాలు సైక్లోన్లు వంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేవిధంగా అగ్ని మాపక సిబ్బంది తమ సేవలను అందిస్తారని తెలిపారు. నూతన అగ్నిమాపక కేంద్రంలో మొత్తం 19 మంది సిబ్బంది పని చేస్తున్నారని, 17 మేజర్ గ్రామపంచాయతీలకు అగ్నిమాపక కేంద్రం ద్వారా తమ యొక్క సర్వీసులు అందిస్తాయన్నారు. రానున్నది వేసవికాలం దృష్ట్యా అగ్ని ప్రమాదాలు ఎక్కువ జరిగే ఆస్కారం ఉన్న నేపథ్యంలో నేడు నూతన అగ్నిమాపక కేంద్రం ప్రారంభించుకోవడం హర్షించదగిన విషయం అన్నారు. ఈ అగ్నిమాపక కేంద్రం భవనం రూ.80 లక్షలతో నిర్మించడం జరిగిందని, మొత్తం రూ. 2.5 కోట్లతో అగ్నిమాపక కేంద్రానికి అవసరమైన వాటిని సమకూర్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కోరుకొండ ప్రజల చిరకాల వాంఛ నేటితో సాకారం అయిందన్నారు. గతంలో ఇచ్చిన మాటకు అనుగుణంగా కోరుకొండలో అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మించామన్నారు. కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి రాజగోపురం నిర్మాణానికి సంబంధించి ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ నుంచి అనుమతులు రావాల్సి ఉందని, వచ్చిన వెంటనే ఆ పనులకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.


అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వనిత తదితరులు

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-కడియం

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ బి.తులసీధర్ హెచ్చరించారు. ఆదివారం కడియం దేవి సెంటర్‌లో ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, ట్రిపుల్ రైడింగ్ చేసినా, మైనర్లు వాహనాలు నడిపినా వారి తల్లిదండ్రుల మీద, వాహన యజమానుల మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కార్టూ'నిజం'



సింహాచల్ నగర్‌లో టిడ్కో గృహాల పంపిణీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సింహాచల్ నగర్‌లో లబ్ధిదారులకు టిడ్కో గృహాలను ఎంపీ, వైసిపి సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మార్గాని భరత్ రామ్ ఆదివారం అందజేశారు. ప్రతి లబ్ధిదారుని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌నూ పరిశీలించి ఇంటి తాళాలు అందజేశారు. అన్ని బ్లాక్స్‌లో ఆయన కలియ తిరిగారు. విద్యుత్ మీటర్, పైపులీకేజీ సమస్యలుంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆర్ఎంసి ఎడిసి సత్యవేణికి సూచించారు. కొంతమంది ఆదివారమే గృహప్రవేశం చేసుకోవడంతో లబ్ధిదారుల కోరిక మేరకు వారి ఇళ్ళకు వెళ్ళి కొబ్బరికాయ కొట్టి అభినందనలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ భరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) పథకం ద్వారా నిర్మించిన ఈ గృహాలను లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా అందజేస్తున్నట్టు తెలిపారు. అలాగే సిఎం వైఎస్.జగన్ రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల ఇళ్ళను మహా యజ్ఞంలా నిర్మించి..ఊళ్ళకు ఊళ్ళనే నిర్మించారని చెప్పారు. భవిష్యత్తులో టిడిపి వంటి అసమర్థ ప్రభుత్వాలు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నగరంలో 40 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉండగా.. 16 వేల మందికి ఇచ్చామని, మిగిలిన 24 వేల మందికి ఇవ్వకపోవడానికి తెలుగుదేశం పార్టీ నేతలే కారణమని ఆరోపించారు. కోర్టులకు వెళ్ళి స్టే తేవడం వల్ల జాప్యం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, బర్రే కొండబాబు, అజ్జరపు వాసు, దుంగా మంగాలక్ష్మి పాల్గొన్నారు.


టిడ్కో గృహాలను ప్రారంభిస్తున్న ఎంపీ భరత్

వైసిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షునిగా నల్లమిల్లి

గోకవరం : వైసిపి ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షునిగా నల్లమిల్లి హనుమంత రెడ్డి నియమితులయ్యారు. పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం ఆదేశాల మేరకు ఆయనను నియమించినట్టు నరసింహం తనయుడు రామ్‌జీ తెలిపారు. పార్టీలో కష్టపడే వారికి ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా నల్లమిల్లి హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఎంతో కాలంగా పార్టీలో సామాన్య కార్యకర్తగా పని చేశానని చెప్పారు.ఈ కార్యక్రమంలో వరసాల ప్రసాద్, పాటి రాంబాబు, గోకవరం సొసైటీ ఛైర్మన్ దాసరి చినబాబు, సమ్మెట నాని, తంటికొండ దేవస్థానం ఛైర్మన్ బదిరెడ్డి రాంబాబు, కర్రి సూరారెడ్డి, వైస్ ఎంపిపి మడికి మైనర్ బాబు, అక్షంతల రాజా, నరాలశెట్టి నరసయ్య, దాసరి సీతబాబు పాల్గొన్నారు.

దోచుకున్న వాళ్లే వస్తున్నారు జాగ్రత్త

రాజమహేంద్రవరం : దశాబ్దాలుగా రాజమండ్రిని దోచుకుంటున్న వారే ప్రజలను మరోసారి తనకు ఓటు వేయండి అని అభ్యర్థించటం కోసం మళ్లీ వస్తున్నారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నాయకుడు పెండ్యాల కామరాజు చెప్పారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర గల రాజమండ్రి ప్రతిష్టను మంట కలుపుతున్నారని, రాజమండ్రి ప్రజలను మభ్య పెట్టి రాజకీయ ఉనికిని కాపాడుకుంటున్నారని విమర్శించారు. నగరంలో కనీసం ఇంటింటికీ తాగునీరు సరఫరా చేయలేదన్నారు. ఓటు అడగటానికీ అర్హత లేని టిడిపి, వైసిపిలను ప్రజలు ఓడించాలని పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో సిమ్మా దుర్గారావు, ఎండి హుస్సేన్, డి.సురేష్, వర్ధనపు శరత్‌కుమార్, దోషి నిషాంత్, మెడిచర్ల శ్రీనివాసరావు, గుడ్ల దుర్గా ప్రసాద్, సుంకర రంగారావు సోనియా పాల్గొన్నారు.

పడాల మృతి వైసిపికి తీరని లోటు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వైసిపి సీనియర్ నేత పడాల వెంకటేశ్వరరావు మరణం పార్టీకి తీరని లోటని ఎంపి భరత్ రామ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం వెంకటేశ్వరరావు భౌతిక కాయానికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. పడాల అంతిమ యాత్రలో ఎంపీ భరత్, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పాల్గొన్నారు. నగరంలోని కోటగుమ్మం వద్ద వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహ వ్యవస్థాపకుడు పడాల అని గుర్తు చేశారు.

60 మందికి ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురం సత్యం రమేష్ బాబు ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లూసిడ్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత దంత వైద్యం శిబిరం నిర్వహించారు. 60 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ బాషా, డాక్టర్ దాత్ సింగ్, డాక్టర్ సుదీర్, డాక్టర్ సత్యం రమేష్ బాబు పాల్గొన్నారు.

సిపిఐ ఎంఎల్ నేతల పాదయాత్ర

సీతానగరం : ఆదివారం సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో సీతానగరంలో పాదయాత్ర నిర్వహించారు. సీతానగరం నుంచి గంటా గణేశ్వరరావు ఆసుపత్రి వరకూ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం పలివెల వీరబాబు మాట్లాడారు. సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసే ఎనిమిది మంది అభ్యర్థులను ఆయన ప్రకటించారు. రాజానగరం నియోజకవర్గంలో సుమారు నాలుగువేల ఎకరాల సీలింగ్ భూమి ఉందని ఆ భూమిని తాను గెలిస్తే పేదలకు పంపిణీ చేస్తానని తెలిపారు. ఈ ర్యాలీలో పలివెల జ్యోతి, సిద్దే రామకృష్ణ, తెలగరాపు రమేష్, నందమూరి చిట్టిస్వామి, వేమగిరి విజయ శేఖర్, కెల్లా శ్రీదేవి, పి.లోకేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేరాలు ఘోరాలు



పోలీసులతో వాదనకు దిగుతున్న హిజ్రా

శృతి మించుతున్న హిజ్రాలు

ప్రజాశక్తి - మండపేట

పెళ్లిళ్ల సీజన్ కావడం, శనివారం, ఆదివారం బలమైన ముహుర్తాలుండడంతో స్థానిక రథం గుడిలో వివాహాల సందడి నెలకొంది. శనివారం రాత్రి గుడిలో పెళ్లిళ్ల జరుగుతుండగా హిజ్రాల గుంపు గుడిలో ప్రవేశించి పెళ్లి వారిని డబ్బుల కోసం ఇబ్బంది పెట్టారు. వారు ఇచ్చినది తీసుకోకుండా వేలకు వేలు డిమాండ్ చేయడంతోపాటు శృతిమించి ఇబ్బంది పెట్టడంతో పట్టణ పోలీసులకు నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. ఎఎస్ఐ రంగారావు సంఘటనా ప్రాంతానికి చేరుకుని పెళ్లి బృందాలతో డబ్బుల వసూలు కోసం ఘర్షణ పడుతున్న హిజ్రాలను హెచ్చరించి అక్కడి నుంచి పంపించి వేశారు. అంతవరకు న్యూసెన్స్ క్రియేట్ చేసిన హిజ్రాలు పోలీసుల రాకతో మెల్లగా అక్కడ నుంచి జారుకున్నారు. దీంతో పెళ్లి బృందాలు ప్రశాంత వాతావరణంలో వివాహలు చేసుకున్నాయి. సమయానికి స్పందించి వచ్చిన పోలీసులకు పెళ్లి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

సామర్లకోట - ప్రజాశక్తి

ఆగి ఉన్న లారీని బైక్‌తో ఢీకొట్టిన ప్రమాదంలో యువకుడు తీవ్రగాయాలపాలయ్యాడు. స్థానిక ఐఎంఎల్ డిపో వద్ద ఆగి ఉన్న లారీని బైక్‌పై వెళు న్న యువకుడు అతివేగంగా వెనక నుంచి ఢీకొట్టాడు. దీంతో ఆ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు దర్సిపాటి నాగేంద్ర, ఇతరులు సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గాయపడిన యువకుడు పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన సుదీర్‌గా గుర్తించి బంధువులకు సమాచారాన్ని అందజేశారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

మద్యం మత్తులో పురుగు మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన తొర్రేడులో చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ అమ్మిరాజు తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన కర్రి వీర్రాజు (50) వ్యవసాయం చేస్తుంటాడు. పొలాలకు ఉపయోగించే క్రిమి సంహారక మందులు ఇంట్లో తెచ్చుకుని ఉంచుకున్నాడు. అతడికి మద్యం తాగే అలవాటు ఉండడం వల్ల ఈ నెల 4వ తేదీన బయట అధికంగా మద్యం సేవించాడు. కొంత మద్యం ఇంటికి తెచ్చుకున్నాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మద్యం మత్తులో మద్యం అనుకుని క్రిమి సంహారక మందులు తాగాడు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. వీర్రాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం తిమ్మాపూరం పోలీస్‌స్టేషన్ పరిధిలో లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని తిమ్మాపురం గ్రామం శెట్టిబలిజ కాలనీ పంట పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని పరిశీలించగా సుమారు మూడు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడు ఒంటిపై ఎటువంటి గాయాలు లేవని అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేశామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని ఆదివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ కట్టా సుబ్బరాజు తెలిపారు. దరియాలతిప్పకు చెందిన పెయ్యల ప్రసాద్ అనే వ్యక్తి బైక్ గోల్డ్ కప్ బ్రాండ్ మద్యం 100 బాటిల్స్‌ని తరలిస్తుండగా ఫ్లడ్ బ్యాంక్ రహదారిలో తనిఖీల్లో పట్టుబడ్డాడని తెలిపారు. మద్యం బాటిల్స్ విలువ రూ.7,500 ఉంటుందన్నారు. మద్యంను బైకును స్వాధీనం చేసుకుని నిందితుడ్ని డిప్యూటీ తహశీల్దార్, ఎక్సైజ్ అధికారి వద్దకు హాజరుపరచగా రూ.10వేలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

టిడిపి, జనసేన కూటమిలో యువకుల చేరిక


ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక 25వ డివిజన్లో స్థానిక యువకులు ఆర్లపల్లి శ్రీరామ్ మూరి, ముద్రగడ జయరామ్ ల ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు టిడిపి-జనసేన పార్టీ కూటమిలో చేరారు. వారందరికీ మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమహేంద్రవరం ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, టిడిపి నగర కమిటీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, తదితరులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తోందని విమర్శించారు. వైసిపిని ఓడించకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు.

చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివద్ధికి, సంక్షేమ పాలనకు చిత్తశుద్ధితో కృషి చేస్తారని తెలిపారు. రాజమహేంద్రవరంలో పబ్లిసిటీ స్టార్ మాటలు నమ్మ వద్దని, ఆయనొక అవినీతి పరుడని ఆరోపించారు. మనదగ్గర నుంచి అక్రమంగా తీసుకున్న సొమ్మునే వచ్చే ఎన్నికల్లో పంచాలని చూస్తున్నాడని ఆ ప్రజా ప్రతినిధికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం..బాగుండాలంటే టిడిపి- జనసేన కూటమి అధికారంలోకి రావాలని, అందుకు ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి-జనసేన మైత్రిని అధికారంలోకి తీసుకురావడమే మనందరి ఉమ్మడి లక్ష్యమని ఆయా పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో స్థానిక యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తితో ఆర్ఐఒ ఎన్.నర్సింహం





ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థుల పరీక్షలకు రంగం సిద్ధమైంది. థియరీ పరీక్షలు మార్చి1న ప్రారంభమై 20వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియెట్ విద్యా శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఏడాది కూడా సిసి కేంద్రాల పర్యవేక్షణలో పకడ్బందీగా పరీక్షలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రజాశక్తి తూర్పు గోదావరి జిల్లా ఆర్ఐఒ ఎన్ఎస్‌విఎల్ నర్సింహంను పలకరించింది. పరీక్షల సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలివి..

ఉమ్మడి జిల్లాలో ఎన్ని పరీక్షా కేంద్రాలు..

జిల్లావ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాము. గతేడాది ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రాతిపదికన పరీక్షలను నిర్వహించాము. ఈ ఏడాది కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పు గోదావరి జిల్లాల వారీగా నిర్వహణ బాధ్యతలు కేటాయించాము. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 41,304 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 21,288 మంది కాగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 20,016 మంది హాజరు కానున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యానికి అవకాశం లేకుండా పరీక్షా కేంద్రాల్లో వసతులు మౌలిక సదుపాయాలు కల్పించనున్నాము.

పరీక్షల పర్యవేక్షణకు చర్యలేమిటి

ఈ ఏడాది కూడా సిసి కెమెరాల నిఘా నడుమ పరీక్షలు నిర్వహించనున్నాము. అన్ని కేంద్రాల్లో తాగునీరు, మౌలిక వసతులు కల్పించాము. ఉన్నతాధికారులు ఇతర శాఖలతో సమన్వయం చేసి విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడంతో ప్రాథమిక వైద్యం అందించే దిశగా చర్యలు చేపట్టనున్నాము. ఇన్విజిలేటర్లతో సహా ఎవరూ పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లేందుకు అవకాశం లేదు., నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

సమయ పాలన ఎలా ఉంటుంది

మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ పరీక్షలు జరుగనున్నాయి. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్షలను నిర్వహించనున్నాము. విద్యార్థులందరూ కచ్చితమైన సమయ పాలన పాటించాలి. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రానికి అనుమతించే అవకాశం లేదు. కావున విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ఆ దిశగా రవాణా ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి. ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్ధారించుకోవాలని సూచిస్తున్నాము. ఒత్తిడికి గురికాకుండా పరీక్షలలో ప్రతిభను కనబర్చాలి.

సమస్యాత్మక కేంద్రాల్లో ఎటువంటి చర్యలు ఉంటాయి

జిల్లాలోని రెండు సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాము.రంగంపేట జూనియర్ కాలేజీలో 600 మంది, రాజమండ్రి జూనియర్ కాలేజీలో 1000 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. ఈ కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు పోలీసు శాఖ సహకారంతో ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నాము. పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లతో పాటు 3 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎక్కడికక్కడే సిట్టింగ్ స్క్వాడ్‌లను కేటాయించాము. వారు నిరంతరం పర్యవేక్షిస్తారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాల సెట్లను స్టోరేజ్ కేంద్రాలకు పంపించనున్నాము. ఫీజు బకాయిలు చెల్లించలేదనే కారణంగా హాల్‌టిక్కెట్లు పంపిణీ నిలపవద్దని ప్రైవేటు కళాశాలలకు ఆదేశించాం.

ఇబ్బందులకు గురి చేస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలి

విద్యార్థులకు సకాలంలో హాల్ టికెట్లు జారీ చేయాలని జిల్లాలోని అన్ని కళాశాలల మేనేజ్‌మెంట్‌లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాము. ఇంకనూ ఎవరైనా తీసుకోని విద్యార్థులు ఉంటే కళాశాల ప్రిన్సిపల్‌ను కలిసి పొందవలెను. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామంటూ ఇబ్బంది పెడితే ఇంటర్మీడియెట్ విద్యా శాఖ బోర్డుకు ఫిర్యాదు చేయెచ్చు. అటువంటి యాజమాన్యాలపై చర్యలు తప్పవు.

కనీస మౌలిక వసతుల కరువు



నడకుదురులో ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న పంతం నానాజీ

ప్రజాశక్తి - కరప

గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని స్థితిలో ప్రభుత్వ పాలన సాగుతుందని కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పంతం నానాజీ అన్నారు. మండలంలోని నడకుదురు, వెలంపేట ప్రాంతాల్లో ఆయన జనం కోసం పవన్ -పవన్ కోసం మనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ తమ ప్రాంతంలో తాగునీరు సైతం కరువయ్యిందని, బయట నుంచి నీళ్లను కొనుగోలు చేసుకోవాల్సివసుందని వివరించారు. రోడ్లు లేవని, వీధి లైట్లు వెలగడం లేదని, డ్రైయినేజీల్లో పూడికను తీయకపోవడంతో దోమలతో బాధ పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, కాని స్థలాలు చూపించలేదని తెలిపారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలన అధ్వానంగా మారిందన్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేని స్థితిలో పాలన సాగుతుందని దుయ్యబట్టారు. ప్రజల సమస్యలను పట్టించుకోని వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. టిడిపి, జనసేన కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సింగంపల్లి నాగేశ్వరరావు, బిరుద భాస్కర్ తమ్మయ్య, టిడిపి నాయకులు దేవు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనుల ప్రారంభం



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి దాడిశెట్టి రాజా

ప్రజాశక్తి - కోటనందూరు

తుని రూరల్ మండలంలోని చామవారము గ్రామంలో రూ.1.08కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ఆదివారం రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ప్రారంభించారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.65 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి వాటర్ ట్యాంకును, రూ.43 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్లో మీడియా, చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని అసత్య ప్రసారాలు సాగిస్తున్నారని అన్నారు. గ్రామాలలోకి వెళ్లే క్షేత్రస్థాయిలో చూస్తే అభివృద్ధి ఏంటో తెలుస్తుందని హితవు పలికారు. సిసి రోడ్లు, సచివాలయాలు, ఆర్‌బికెలు, పాఠశాలల ఆధునీకరణ వంటి పనులు వారికి కన్పించడం లేదని విమర్శంచారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేస్తాము.. అభివృద్ధి చేస్తాం, సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పేవాడే నాయకుడని, అందుకే జగన్మోహన్ రెడ్డి మంచి చేశానని భావిస్తేనే ఓట్లు వేయండని అడుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయి మేరీ, తాండవ సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ నాగం దొరబాబు, తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ మాకినేడి బాబు, నాయకులు పోతల రమణ, పోతల లక్ష్మణ్, బొంగు ఉమారావు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



బాధిత కుటుంబానికి చెక్కును అందిస్తున్న దవులూరి దొరబాబు

ప్రజాశక్తి - సామర్లకోట

సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు పంపిణీ చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సామర్లకోట,పెద్దాపురం మండలాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు సుమారు 8.53 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ అనారోగ్య బారిన ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం సంబంధిత దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక



పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జి.వేమవరంకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. ఎంపిటిసి సభ్యులు యర్రంనీడి అప్పారావు, వైసిపి నాయకులు దెయ్యాల సత్తిబాబు, నీలపాల శ్రీనివాసరావు, మట్ట లింగమూర్తిల ఆధ్వర్యంలో వైసిపిలో చేరిన వారికి ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిని ఎంఎల్ఎ అభినందించారు.

మండల వైసిపి ఉపాధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి - కోటనందూరు





మండల వైసిపి ఉపాధ్యక్షులుగా ఇందుగపల్లి గ్రామానికిచ ఎందిన కుంచే అచ్చిరాజు, భీమవరపుకోటకు అనుకూల రిసార్ట్స్ యజమాని సామేలు నియమితులయ్యారు. ఈ మేరకు మంత్రి దాడిశెట్టి రాజా ఆదివారం నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వైసిపిని పటిష్టం చేసేందుకు గత 8 ఏళ్లగా పనిచేస్తున్నామని తెలిపారు. తమ సేవలను గుర్తించి మంత్రి దాడిశెట్టి రాజా తమకు మండల ఉపాధ్యక్షులుగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. తమకు తగిన గుర్తింపు వచ్చేలా కృషి చేసిన ఎంపిపి లగుడు శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు చింతకాయల చినబాబుకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ సింహాల స్వైర విహారం

భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండలంలోని దాదాపు అన్నిగ్రామాల్లోనూ ఎక్కడ చూసినా కుక్కలు బాటసారులు, వాహనదారులపై దాడిచేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మండపేట పట్టణ, మండలంలోని ఏడిద, ఇప్పనపాడు, ద్వారపూడి, వెలగతోడు, పాలతోడు, తాపేశ్వరం తదితర గ్రామాల్లోని వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో ఇంటి నుంచి బయటకు రావాలంటే భయంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట పడతుండడంతో ఆ వాహనాలకు నేపథ్యంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయిందని ప్రజలు వాపోతున్నారు. కుక్కలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



రాజీవ్ గృహకల్ప మెయిన్ వీధిలో సంచరిస్తున్న కుక్కలు

సౌకర్యాలు లేక నిరుపయోగంగా పార్కు

ప్రజాశక్తి-మండపేట

పచ్చదనంతో కళకళలాడుతూ పట్టణ ప్రజలు సేద తీరేందుకు అనువుగా ఉండాల్సిన పార్కులు కనీస సౌకర్యాలు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. పట్టణ పరిధిలోని 30వ వార్డులో ఉన్న రాజీవ్ గహకల్ప కాలనీలో పార్కు పిచ్చి మొక్కలతో చిట్టి అడవిని తలపిస్తోంది. గత కొంతకాలంగా పార్కు ఈ విధంగానే ఉండి నిరుపయోగంగా మారుతుందని కాలనీ ప్రజలు అంటున్నారు. కనీసం చిన్నారులు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పార్కు అభివద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై మునిసిపల్ కమిషనర్ బి.రాముని వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.



నిరుపయోగంగా ఉన్న రాజీవ్ గృహకల్ప కాలనీలోని పార్కు



గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

చెల్లూరులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని చెల్లూరు గ్రామంలో ఆదివారం "బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కరెంట్ బిల్లులు, నిత్యావసర సరుకుల ధరలు, రకరకాల పన్నులు ఇలా అన్నీ పెంచుకుంటూ ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. కరెంటు బిల్లులు వీళ్లే పెంచి కరెంటు బిల్లు అధికంగా వస్తే పెన్షన్ కు, అమ్మవడి తీసెస్తామని వీళ్లె లింకుపెడతారన్నారు. ఇటువంటి నీచ రాజకీయాలను తాను ఎన్నడూ చూడలేదన్నారు. సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేస్తూ, రాష్ట్రంలో అభివద్ధి అనేదే లేకుండా పరిపాలన సాగిస్తున్న ఈ వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పె రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్కింగ్ చేసిన స్కూల్ బస్సు దగ్ధం

ప్రజాశక్తి- రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని తాళ్లపోడు గ్రామంలో ఆదివారం ఉదయం స్కూల్ బస్సు దగ్ధమైంది. యానాం సమీపంలోని రవి కాలేజీకి చెందిన ఈ బస్సు ప్రతిరోజు కె.గంగవరం మండలంలోని తాళ్లపూడి పరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులను కళాశాలకు తీసుకువెళుతుంది. ఆదివారం కావడంతో బస్సు యథావిధిగా తాళ్లపూడిలో నిలిపివేశారు. ఇది కొత్త బస్సు కావడంతో బస్సు బ్యాటరీ వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. మంటల్లో బస్సు పూర్తిగా కాలిపోగా ఎవరికి ఏ విధమైన ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామస్తులే మంటలను అదుపు చేశారు. మంటలను అదుపు చేసిన స్థానికులను అగ్నిమాపక సిబ్బంది అభినందనలు తెలిపారు. ప్రమాదానికి కారణాలను పరిశీలించారు. సుమారు రూ.15 లక్షల వరకు నష్టం ఉంటుందని అంచనా వేశారు.



తాళ్లపూడి వద్ద అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న బస్సు

రామ్మూర్తి మృతికి సంతాపం

ప్రజాశక్తి-అమలాపురం (అల్లవరం)



రామ్మూర్తి(రాయుడు) (ఫైల్)

మాల మహానాడు ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేసిన పచ్చిమాల రామ్మూర్తి (రాయుడు)(63) ఆదివారం అకాల మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాయకులు, కుటుంబ సభ్యులు రామ్మూర్తి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారం. ఈసందర్భంగా నాయకులు ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన లోటు తీరని లోటన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. అనంతరం రామ్మూర్తి అంత్యక్రియలు లో దేవగుప్తం సర్పంచ్ సాధనాల వెంకట్రావు, ఎంపిటిసి సభ్యులు ముత్తాబత్తుల రాంబాబు, మాకే కష్ణమూర్తి, మాజీ సర్పంచ్ లు పోతుల నాగరాజు, బూల రమణి లోక్నాథ్ , పోతుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి: జ్యోతుల నెహ్రూ

ప్రజాశక్తి - గండేపల్లి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ జ్యోతుల నెహ్రూ అన్నారు. సూరంపాలెం గ్రామానికి చెందిన గండేపల్లి మండల వైస్ ఎంపిపి, వైసిపి సీనియర్ నేత కుంచె రాజా తన అనుచరగణంతో టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ జ్యోతుల నెహ్రూ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. సూరంపాలెం గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ ఇంటి వద్దకు జ్యోతుల నెహ్రూ ఆదివారం వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైస్ ఎంపిపి కుంచే రాజా ఆధ్వర్యంలో వైసిపికి చెందిన వందలాది మంది ప్రజలు టిడిపిలో చేరారు. వీరికి ఆయన టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి రాజా మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ నాటిన మొక్కనేనని, అందుకే విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నానని అన్నారు. నెహ్రూ మాట్లాడుతూ ఇప్పటివరకు టిడిపిలో నాకు అండగా ఉండి పని చేస్తున్న పాత క్యాడర్‌తోపాటు ఇప్పుడు వచ్చే రాజా అనుచరులు కలిసి పనిచేసే పార్టీ పటిష్ఠత పూర్తి చేయాలని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే పనులు ఈ నియోజకవర్గానికి అందించి నేను చరిత్రకారుడుగా మిగిలిపోవాలనే ఆశతో పనిచేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చానని రాబోయే రోజుల్లో మరింత సమర్థవంతంగా సాగునీరు, తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఒక కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ ఏర్పాటు, భారీ పరిశ్రమలు తీసుకొచ్చి నియోజకవర్గంలోని యువతకు 20 వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచె రామకృష్ణ, టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



జ్యోతుల నెహ్రూను సత్కరిస్తున్న వైస్ ఎంపిపి

'చలమలశెట్టి'ని గెలిపించుకోవడం అవసరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్



మాట్లాడుతున్న జమ్మలమడక నాగమణి

ప్రముఖ పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించుకుని పార్లమెంట్‌కు పంపాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని వైసిపి మహిళా విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్ జమ్మలమడక నాగమణి అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా వైసిపి పార్టీ అధిష్టానం చలమలశెట్టి సునీల్ ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజల యొక్క అవసరాలు తెలిసిన వ్యక్తి చలమలశెట్టి సునీల్ అని, అలాంటి వ్యక్తులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఢిల్లీ పార్లమెంటుకు పంపించవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ముఖ్యంగా యువత చలమలశెట్టి గెలుపునకు కృషి చేయాలని కోరారు గతంలో మూడు పర్యాయాలు ఓటమి చెందారని, అలాంటి పొరపాటు ప్రస్తుత ఎన్నికల్లో జరగకుండా ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని కోరారు. చలమలశెట్టి లాంటి వ్యక్తులు చట్టసభల్లో ఉండడం ద్వారా కాకినాడకు పరిశ్రమలను తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. పార్లమెంటు పరిధిలో మెగా జాబ్ మేళా నిర్వహించి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన చలమలశెట్టిని నిరుద్యోగ యువత గెలిపించుకోవాలని అన్నారు. ఏడు నియోజకవర్గాల వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, సిఎంగా జగన్‌ను ఎన్నుకోవాలని కోరారు.

బాధితునికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మామిడికుదురు

మొగలికుదురు వాసిశెట్టెం ఉప్పలయ్య దుండగుల చేతుల్లో కత్తిపోట్లకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పి.గన్నవరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ ఆదివారం బాధితుడిని పరామర్శించారు. అనంతరం చికిత్స నిమిత్తం రూ.5,500 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు జాలెం శ్రీనివాస్ రాజా, గ్రామ శాఖ కండెల వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మద్దింశెట్టి బుజ్జి, పెనుమాల లక్ష్మి, కంకిపాటి నరసింహారావు తుండూరు బుజ్జి, తయడ్ల యేసు తదితర నాయకులు పాల్గొన్నారు.